# ఓ మనిషి ప్రయాణం



వి.రాజారామమోహనరావు

మనిషి...పుట్టుక...బలహీనత వీటి పరస్పర సంబంధాల్ని ఆలోచిస్తూ బలరాం మరింత బలహీనంగా తయారయ్యాడు.

బలరాం గురించి ఆ వీధిలో ప్రత్యేకంగా ఎవరూ ఏమీ చెప్పుకోరు. చెప్పుకోవాల్సిందేమీ లేదు కూడా. ముప్పై ఏళ్ళు దాటిన మనిషని ఎవరూ అనుకోరు. వయస్సుని అతని విషయంలో అంచనా కూడా వేయలేరు. బలహీనతకి, ఎముకలతో ఓ ఆకారం కూర్చి, ఓ పల్చటి పొర కప్పినట్టుంటాడు.

రోజూలాగే నిద్రలేచాడు బలరాం, కిటికీలోంచి వచ్చే వెలుగుకి. గదికి ఉన్న ఆ ఒక్క కిటికీ అంటే బలరాంకి చాలా ఇష్టం. అతని సుషుప్తికి, జాగ్రదావస్తకి సరిహద్దు ఆ కిటికీ...

కళ్ళుతెరవగానే అలమారులో వచ్చ డబ్బా...ఈ రోజు ఇంకొంచం మెరుస్తూ కనపడంది. ఈ మధ్య ప్రతి ఉదయం బలరాంకి అలా అనిపిస్తూనేఉంది. సాయంత్రానికి మామూలుగానే ఉంటుంది. మామూలంటే ఆ డబ్బాని అలమారులో ఉంచిన రోజు తోచినట్టు...

ఆ డబ్బాని చూస్తూ నవ్వాడు. రోజు రోజుకి బలరాం మనసులో బరువు పెరుగుతోంది. అది సంతోషమో, విచారమో... తెలియని బరువు.

చింకి చాపమీంచి లేవకుండా 'ఇది ఆనందమే...' అనుకుంటాడు. లేచింతర్వాత సందేహం మామూలే.

కాలు తిన్నగా సాగలేదు. చలికి చర్మం బిగుసుకుని, పుండుమీద గట్టిన గూడు నొప్పి...చిరాగ్గా కాలులాగటంవల్ల పుండు రేగింది. రసి...చీము...నెత్తురు...

'ఇంక ఇది తగ్గదు...'

సూదులు గుచ్చినట్టు పుండుసలుపు. నెమ్మదిగా లేచాడు. దొడ్లో అక్కడో చితుకు...అక్కడో చితుకు ... వో కొబ్బరి మట్ట...మరో తాటాకు ... కుంటుతూనే ఏరిమంట...ఎండ బాగా వేడెక్కే వరకూ అదే కార్యక్రమం బలరాంకి...కాలు సలుపుకి సవనగా ఉంటుంది.

ఆ ఎర్రటి మంటల్లో...దూ రం గా ఏవాటివో నీలిమంటలు...చిటపట చప్పుళ్ళు కళ్ళముందు కదుల్తాయి బలరాంకి. ఆదో వోదార్పు ... స్మృతుల అవలోకన ...

'నేను కాబట్టే తల్లి చితి కాల్చింటే గొప్పపని చేసినవాడిలా మురిసి పోయాను.' మంటలోని తాటాకు కదుపుతూ అనుకున్నాడు.

మంట వేడి ... కళ్ళల్లో నీరు తిరిగింది. నెమ్మదిగా లేచి మళ్ళీ గదిలోకి. మామూలే...చూరుమీద అక్కడక్కడ చెదరిన పెంకులు ... ఒక్కటే కిటికీ ... అలమారు...అలమారులో ఒక్కటే డబ్బా...

ఆ డబ్బాని అలా లోపలపెడుతు గట్టిగా పకాపకా, సినిమాలో వికృతవిజయం సాధించిన వాడిలా నవ్వాలనిపించింది బలరాంకి

ఆరోజు...కాని మామూలుగాకూడా నవ్వలేక పోయాడు.

ముప్ఫైఏళ్ల జీవితంలో బలరాం ఏ ఒకటిరెండు సార్లో చూశాడు సినిమా... చూసిన ఆ ఒకటి రెండుసార్లు ఆశ్చర్యం తప్ప ఆనందం కలుగలేదు. బలరాం జీవితం సినిమాతో పొసిగే జీవితంకాదు.

నెమ్మదిగా చింకిచాప చుడుతుంటే, మూల చిరుగులబొంత కనిపించింది.

'అమ్మది ...' బలరాం మనసు అనుకుంటుంది బొంతనెప్పుడు చూసినా.

'ఇలాగే ఆ చాపపక్కనే బొంత వేసుకుని పడుకునేది అమ్మ' గుర్తు తెచ్చుకున్నాడు బలరాం.

తల్లిని తలుచుకున్నప్పుడల్లా స్మశానం ...మంటలే గుర్తొస్తాయి బలరాంకి...

రోజూ పెట్టే రెండు ముద్దలఅన్నం... వేసే చింకిగుడ్డలపక్క ...ఆ ఆప్యాయపు చూపులు...ఆగది నాలుగుమూలలాఉన్నట్టే ఉంటాయి. బలరాంకి. కాని అవి బలరాంని చేరుకోవటంలేదు: ఎర్రటి మంటల్లో కాలిపోతున్నాయి. తల్లి తలపులకి, బలరాంకి మధ్య ఎర్రటిమంట అడ్డు. అప్పుడప్పుడు వాటిని దాటుతుంటాడు బలరాం అప్పుడే తల్లి మాటల్ని మననం చేసుకోగలడు.

'నలుగురి తర్వాత నాకు మిగిలిన వెర్రి బాబువి...అసలే అంతంతమాత్రం మనిషివి. పట్టుమని పదడుగు లేయలేవు. కడుపు నిండా తిండేనా పెట్టలేక పోతున్నాను. నామూలాన్నే నువ్విలా అయ్యావు. ముందెలా బతుకుతావో వెట్టిబాబువి.'

ఆముందు బతుకంటే అర్థం తెలియ లేదు బలరాంకి ఆనాడు. అంతదూరం ఆలోచించే చైతన్యంలేదు. తల్లి అస్తమానం అన్నం... అన్నం అంటే ఆలోచించేనాడు. అన్నం కొంచమే ఎందుకు దొరుకుతోందా అని...

తల్లి నడిగితే...'అదేనా వాళ్లదయేకదు బాబు...నావయస్సెంత...నేనుచే సేపనెంత?' అంది.

బలరాంకికూడా నిజమే అనిపించింది... సుదర్శనంగారు నిజంగా మరి ధర్మాత్ముడే తల్లి ఏపనిచేయలేదని తెలుసు. ఎన్నో ఏళ్లనుంచి ఉన్నందుకుగాను పొమ్మనలేక, పేరుకి రెండుగదులు ఊడ్పించుకుంటూ... మిగిలిందో...మిగిల్చిందో...రెండు కరుళ్లు అన్నంపెడుతున్నారంటే...దొడ్లో ఇంట్లో తలదాచుకోనిస్తున్నారంటే, తల్లిమీద అభిమానమే...

* * *

గడచిన రోజుకి గడవబోయే రోజుకి పెద్దతేడా కనిపించేదికాదు బలరాంకి దైనందిన కార్యక్రమంలో...

దొడ్లో తిరగటం...పెంకులవేపు చూడటం...రాలిన చింతకాయలు తినటం... రోజులో ఎక్కువసేపు కిటికీదగ్గర కూర్చుని వచ్చేపోయే వాళ్లని చూడటం...

ఎన్నో ఆలోచనలొచ్చేవి ... కిటికీలోంచి చూస్తూ ఎన్నోకలలు...కాని ఏదీ స్థిరంగా నిలిచి తన సంపూర్ణ స్వరూపాన్ని చూపలేదు...

ఈనాడు జీవితంఅంతా గుర్తు తెచ్చుకుంటే...అక్కడోరోజు...అక్కడోరోజు... వేళ్లమీద లెక్కపెట్ట గలిగినన్ని మాత్రం గుర్తొస్తాయి బలరాంకి...

తల్లి కొత్తచొక్కా తొడిగినరోజు... కొత్తదనం అంటే ఏమిటో తెలిసిన మురిపెం...సుదర్శనంగారి దగ్గర నాలుగక్షరాలు నేర్చుకుంటున్న కొత్తలో సరదా... అలా...వాటిల్లో ఆనాడు...ఆదోరోజు...

కిటికీలోంచి చూస్తుంటే...వెడుతూ వెడుతూ ఆగిపోయింది. మాసిన చిరుగుల చీర...ఎత్తయిన గుండెల్ని పూర్తిగా కప్పలేని జీవితం...అడుక్కునేది ... బలరాంని రెండుక్షణాలు అలా చూస్తూ నవ్వింది.

అది అందం నవ్విన నవ్వుకాదు. స్త్రీత్వంలోని జాలి...లాలన నవ్విన నవ్వది... ఆడతనం నవ్విన నవ్వది... ఆరోజు కిటికీలోంచి ఎన్నోరంగులు, ఇదివరకు కనపడనివి ఎన్నెన్నో కనిపించాయి బలరాంకి...సూటిగా సాగి గబుక్కుని విరిగిపోయే బలరాం ఊహలు ఆరోజు కొద్దిగా మలుపుతిరిగి కొత్త చైతన్యంవేపు చూశాయి...మరి బలరాం జీవితమే మలుపు తిరిగిందేమో...

* * *

రోజుకి రోజుకి తేడాకనిపించని బలరాంకి ఆరోజు పెద్ద తేడాకనిపించింది.

ఆలోచనో...బాధో...ఏమిటో తెలియని స్థితి...

ఆ క్షణాన తెలిసిం దొక్కటే బలరాంకి తల్లి చచ్చిపోయిందని...అందరిలాగే తన తల్లి పోతుందనే ఆలోచనెప్పుడూ లేదు బలరాంకి...

సుదర్శనంగారు భుజం తట్టేవరకు ఏమీ తెలియలేదు. ఆయన్ని చూడగానే గుండెల్లో...నిశ్శబ్దంలో ... ఏడుపు ఒక్కసారిగా పగిలింది...

'ఊరుకో బలరాం...ఏదోనాడు అందరం అంతే...ఇంకా నయం మూలపడలేదు. కాలు చెయ్యి వంగకుండా దాటిపోయింది. మూలపడితే మందు మాకూ చూడగలిగే వాడివా చెప్పు. ముందు జరగాల్సిందేమిటో చూడు.'

'ముందు జరగాల్సిందంటే...' సుదర్శనంగారు చెప్పేవరకు తోచలేదు బలరాంకి...

జీవి రూపు ఏర్పరచుకున్న క్షణంనుంచి ఆ రూపం నశించేవరకూ ముడిపడిన అవసరం...డబ్బు...

ఆనాడు అభిమానం అడ్డురాలేదు. వివరించలేని ఆ స్థితిలో...ఆనాడు అలాఅంత మందిని ఎలా అర్థించ గలిగానో అనుకుంటాడు బలరాం...

'మా వాళ్ల తద్దినా తే పెట్టలేక చస్తుంటే...ఊళ్లోవాళ్ల గొడవొకటి...' ఓ ఇంటావిడ పావలాఇస్తూ అన్నమాట.

'అడుక్కోటంలో అనేక రకాలు ...' ఇంకో ఇంటావిడ చీదరింపు.

'మనిషి బతగ్గానే సరా...జీవితంఏమిటి ఎందుకు అనే ఇంగితం ఉండఖర్లా ... అంతగతి లేకపోతే ఏ కార్పొరేషన్‌వాళ్లనో బతిమాలితే లాక్కు పోతారుగా...' ఇంకో ఇంటాయన ...

వాళ్లందరూ కలిసి ముద్దగా ముఖం మీద విసిరిన అపహ్యం బాధ కలిగించ లేదానాడు.

తల్లికి అంత్యక్రియలు చేయాలి. తల్లి పోయిందన్న బాధకన్నా తల్లికి అంత్యక్రియలు చేయలేక పోతానేమో అన్నబాధ ఎక్కువైంది బలరాంకి...

ఆఖరి కెలాగైతేనేం... ఆ చితిమంటల్ని చూడ గలిగాడు. గర్వంగా...ఏడ్చాడు...

అందుకనే తల్లి గుర్తొచ్చినప్పుడల్లా అడ్డొస్తాయి, ఆ మంటలు ఆలోచనకి ...

ఆనా డనుకుంది...తర్వాత బలపడింది... ఈ పచ్చడబ్బా రూపు ...

ముందెలా బతుకుతావో వెర్రిబాబువి అన్న తల్లి మాటలకి 'మామూలుగానే' అనాలనిపించేది బలరాంకి. ఆ మాటే

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడెన్సాతో
చికిత్సను పొందండి
—శస్త్రచికిత్స
అవసరములేదు!

DOL-327 TEL



పరిపూర్ణ జీవితం అనుభవించాలంటే నిత్య యవ్వనంపొంది సుఖించుటకు అపూర్వ ఆయుర్వేద మూలికా పరిశోధన ఫలితం — నూతన ప్రక్రియ. డా॥ జి. కె. మోహన్


✻ ఓజోజిన్ ✻

మొదటి సీసా వాడటంలోనే 100% ఫలితం
చెక్కిళ్ళు, పెదవులు గులాబివర్ణముకావి, నరములకు బలము, తేజస్సు కలిగించి, పుంసత్వము పెంపొందించి, మలబద్ధకమును తొలగించు మహత్తర వాజీకర రసాయనము.
200 గ్రా॥ రు. 10/- (పోస్టేజి అదనం)
నేడే, సగము సొమ్ము ఆర్డరుతో పంపి, మందు పొందుటలో మొదటివారు కండి.

మూలికా వైద్యశాల,
వెస్టు కలెక్టరేటు, గుంటూరు-4.



రు. 45/- ఆదాయం పొందండి



రు. 120/— లకే
ఆల్ వరల్డ్, 3 బ్యాండ్
పోర్టబుల్ "ప్రిన్స్"
ట్రాన్సిస్టర్ పొందండి. (అసలు ధర : రు. 165/-) నేడే ఆర్డరు పంపండి.

SATISH & CO. (20/8)
P. Box 1256, Delhi-6.


# ఓ మనిషి ప్రయాణం

నిజమైంది. తల్లి ఊద్చే రెండు గదులు తనే ఊడుస్తున్నాడు...అదే గమనం...అదే జీవనం...

* * *

బలరాం పోయాడన్న వార్త అందరూ చాలా సహజంగానే విన్నారు, ఒక్క సుదర్శనంగారు తప్ప. వీలున్నవాళ్ళు చూటానికి వచ్చారు.

'అయ్యో పాపం' అన్నారు,

నిశ్చలంగా పడున్న బలరాంని చూస్తూ తనకి ఈ తద్దినం తప్పదనుకున్నారు సుదర్శనంగారు.

మరి ఎందుకో తెలియదు కాని నాలుగు వేపులా కలయచూశారు. అలమారులో పచ్చడబ్బా ఆకర్షణీయంగా ఉంది. అందుకున్నారు. బరువుగాఉంది. మూత తీస్తే... సుదర్శనంగారి కళ్ళు చెదిరాయి ... ఏదో కాయితం...కళ్ళజోడు లేదు ...

పక్కకుర్రాడెవరో అందుకున్నాడు ...

ఇది ఎవరూ చదవాలని రాయలేదు. నన్ను నేను దాచుకోలేక రాసుకుంటున్నాను. ఎవరో ఒకళ్ళు చదవాలన్న ఆశ లేకపూపోలేదు.

నా జీవితం మీ అందరికి తెలిసున్నదే... శారీరకంగా పూర్తి బలహీనుణ్ని...కష్టపడి ఏ పనిచేసే శక్తిలేనివాణ్ని ... చేయాలన్న ఉద్దేశం కలిగినా అమ్మ సాగనివ్వలేదు. మనిషికి మనిషెంత బరువో...మనిషి జీవితం విలువెంతో, అమ్మ పోయిననాడు తెలిసింది. ఆ నాడు అమ్మ చితికి నిప్పంటిస్తూ ఎంతో గర్వపడ్డాను, కొడుకును కాబట్టి ...నన్నలా తగలేస్తూ ఎవరూ గర్వపడరని తెలుసు...

'మనిషి బతగ్గానే సరా...జీవితం ఎందుకు, ఏమిటనే ఇంగితం ఉండఖర్లా..' అన్నా డొకాయన ఆనాడు ... జీవితం ఎందుకు అనే ప్రశ్నకి సమాధానం దొరకలేదు. ఏమిటి అన్నదానికి అంతే...

చిన్నప్పుడు అమ్మ ఒకసారి 'రేపు ఊరు వెడదాం' అంది.

ఏ ఊరో తెలియదు. ప్రయాణం ఎందుకో తెలియదు ... కాని ఎంతో సరదా వేసింది ఏదేదో ఉంటుందని.

ఆ ప్రయాణం చేయనేలేదు...కాని అది చాలా మురిపించింది. నా జీవితం గురించి ఆలోచిస్తే ఇదీ ప్రయాణమే అనిపిస్తోంది. స్పందన చలనంలేని ప్రయాణం...

ఎంతో ఇరుకుగా గడిపిన జీవితంలో చైతన్యానికి తావే లేకపోయింది...ఆ ఒక్క రోజు తప్ప...ఆ ఒక్క చూపు తప్ప...ఎన్నో ఊహలు, కదలికలు నిండిన రంగులు కళ్ళముందు నిలిచాయి...ఇంచు మించుగా అమ్మ అప్పుడే పోయింది. నా హీనస్థితికి లోకం విసిరిన అసహ్యపుముద్ద ఆరంగుల్ని మళ్ళీ కనపడ నివ్వలేదు. ఆ నాటినుంచి మిగిలిన ఆలోచన ఇదొక్కటే ...

సంఘంలో ఆ ఏర్పాటుందని తెలుసు... అనాథప్రేతాన్ని లాగేయకపోరు...కాని అదీ ఉద్యోగధర్మమే... మళ్ళీ అసహ్యం...చీదరింపులు...

ఆ స్థితి నాకు కలగకూడదనే ఈ శ్రమ పడ్డాను. ఈ పచ్చడబ్బాలోది అరవై రూపాయలు కాదు, నా రక్తం ... ఏనాడూ శ్రమించి ఎరుగని నాబలహీన దేహపు శ్రమ...

చావుతరువాత...ఆత్మ...నాకయోమయం. ఆలోచన అంతదూరంపోగినా అర్థంచేసుకుని నిర్ణయించుకోగలశక్తి నాలోలేదు. ఈ ప్రయాణంలో, మనిషి తనంతగా తాను దాటలేని ఆఖరి మజిలీని 'దాటించే ఈఖర్చుని. ఎవరి నెత్తిమీదేనా వేసుకుని అసహ్యించు కుంటారేమోనని బాధ...ఈడబ్బు దానికి వినియోగించండి...ఇలా నాకు నేనుగా...ఈఏర్పాటు... బాధో...ఆనందమో తెలియటంలేను. కాని ఓ బరువు...ఎవరికేనా భరించటం కష్టమేనేమో...

ఎదుటివారి హీనస్థితికి సహకరించలేనినాడు...కనీసం ఎవరి అసహ్యాన్ని వాళ్ళు గుండెల్లో దాచుకున్నా గొప్పసహాయమే ...

'బలరాం'

శవాన్ని ఎత్తుతుంటే నలుగురితోపాటు ఓ బిచ్చగత్తె కూడా 'నారాయణా' అంది...